జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబ్‌నగర్
నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట
సోమవారం, జనవరి 5, 2026 పేజీలు: 8







రెండేళ్లలో మక్తల్ -నారాయణపేట- కొడంగల్

# ప్రాజెక్టు పూర్తి

- రైతులకు ఎకరానికి 20 లక్షల చొప్పున నష్టపరిహారం
- భూ నిర్వాసితుల చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి వాకిటి శ్రీహరి




**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి జనవరి 03 (ప్రజా జ్యోతి)**

మక్తల్ -నారాయణపేట -కొడంగల్ ఎత్తిపోతల ప్రాజెక్ట్ భూ నిర్వాసితులకు 111 ముందు రైతుల 64.22 ఎకరాలకు గాను రూ .5,81,95,000 ల పరిహార చెక్కులను పంపిణీ చేశారు రాష్ట్ర క్రీడా, పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..... ఈ ప్రాజెక్ట్ కోసం పోరాటం చేసిన అన్నీ పార్టీ లకు, ప్రతీ ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ప్రాజెక్ట్ కోసం భూమి ఇచ్చిన రైతులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.భారత దేశ చరిత్రలో -మిగతా 2లో..



అంధుల జీవితాలకు వెలుగు చూపించిన

# లూయిస్ బ్రెయిలీ

- దివ్యాంగుల సాధికారతకు మార్గదర్శి
- కలెక్టర్ విజయేందిర బోయి
- శిశు గృహంలో లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలు



2 లో

# బొలెరో బైక్ ఢీ

## యువకుడు మృతి



**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జనవరి 04 (ప్రజా జ్యోతి):**

బొలెరో బైక్ ఢీకొన్న సంఘటనలో బాషా (22) తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన మఖ్తల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని భూత్పూర్ గ్రామ సమీపంలో ఆదివారం ఉదయం ఏడు గంటల ప్రాంతంలో చోటు చేసుకుంది. బొలెరో వాహనం బైకును ఢీకొట్టడంతో బైక్ పై వెళ్తున్న వ్యక్తి తీవ్రంగా గాయపడిన పట్టించుకోకుండా వెళ్లిపోగా అటుగా వెళుతున్న కొందరు బాటసారులు ఈ సంఘటనను గమనించి పోలీసులకు సమాచారం అందించారు. మఖ్తల్ మండలం సత్యారం గ్రామానికి చెందిన బాషా చికెన్ వ్యాపారనికై కావలసిన కోళ్ల కోసం -మిగతా 2లో..

రూ.1200 కోట్లతో మహబూబ్‌నగర్ అభివృద్ధికి

# భారీ ప్రణాళిక

- త్వరలో జిల్లాకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- డ్రైనేజీ, త్రాగునీరు, పట్టణ మౌలిక సదుపాయాలపై వేగవంతమైన పనులు
- మున్సిపల్ కార్పొరేషన్ స్థాయిలో అభివృద్ధి లక్ష్యం

**మహబూబ్‌నగర్ జనవరి 04 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

సంక్రాంతి పండుగకు ముందే మహబూబ్‌నగర్ జిల్లాలో రూ.1200 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు ప్రారంభించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి త్వరలో జిల్లాను సందర్శించనున్నారని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే ఎన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కో-ఆప్షన్ సభ్యులు అర్షద్ అలి ఏర్పాటు చేసిన ఆత్మీయ -మిగతా 2లో..



### రెండేళ్లలో మక్తల్ -నారాయణపేట- కొడంగల్

# ప్రాజెక్టు పూర్తి

ఏ ప్రాజెక్ట్ కు కూడా ఇంత నష్ట పరిహారం ఇవ్వలేదని అన్నారు. నారాయణపేట ప్రాంతమంతా వర్షాధారిత ప్రాంతం అని ఇక్కడ ప్రాజెక్ట్ కట్టాల్సిన ఆవిష్యకత ఎంతైనా ఉందన్నారు దానికి మక్తల్-నారాయణపేట- కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ ఒక్కటే శరణ్యమన్నారు. సీఎం మన ప్రాంతం బిడ్డ కాబట్టే భూనిర్వాసితులకు 14 లక్షల నుండి 6 లక్షలకు పెంచి 20 లక్షల నష్ట పరిహారం వచ్చిందని తెలిపారు. ఎకరానికి ఆరు లక్షలు పెంచేందుకు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి కష్టపడ్డానని తెలిపారు.నాకు ఏమి ఇవ్వకున్నా రైతులకు నష్ట పరిహారం ఇవ్వండి అని సీఎం దగ్గర ప్రాధేయ పడ్డానని వివరించారు.4500 కోట్ల తో మక్తల్-నారాయణపేట- కొడంగల్ ప్రాజెక్ట్ ను రెండేళ్లలో పూర్తి చేయాలనే సంకల్పం తో సీఎం రేవంత్ రెడ్డి ముందుకెళ్తున్నాడని తెలిపారు. జీవో 333 మిగతా ప్రాంత రైతులకు వరప్రదాయిని అయ్యిందన్నారు. ఈ ప్రాజెక్ట్ లో భూములు కోల్పోయిన రైతులు డబ్బులు వృధా చేయకుండా మళ్ళీ భూమి కొనుక్కోండని వారికి సలహా ఇచ్చారు. గతంలో లాగా కాకుండా ఇప్పుడు డబ్బులు ఇచ్చాకే ప్రాజెక్ట్ నిర్మాణం చేపడుతున్నామని మంత్రి తెలిపారు. గత బీ. ఆర్. ఎస్ ప్రభుత్వం 30 ఎిఎ ల దూరం లో ఉన్న కృష్ణా నది నుండి నీళ్ల ను లిఫ్ట్ చేసే అవకాశం ఉన్నా కమిషన్ల కోసం 330 ఎిఎ దూరం తిప్పి నీళ్లను తెచ్చే ప్రయత్నం చేశారని విమర్శించారు. ఆంధ్రా లో సర్ ఆర్థర్ కాటన్ లాగా మక్తల్ -నారాయణపేట- కొడంగల్ ప్రాజెక్టుతో రేవంత్ రెడ్డి కూడా ఈ ప్రాంతం లో నిలిచి పోతడన్నారు. ఈ ప్రాజెక్టు కోసం పోరాటం చేసిన నేను భూ నిర్వాసితులకు చెక్కులు ఇచ్చే గొప్ప అవకాశం దక్కిందని తెలిపారు. గత ప్రభుత్వం వరి వేస్తే ఉరి అన్నారని



కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక వరి వేస్తే సిరి అని నిరూపించామన్నారు. ప్రతి పేదవాడికి 6 కిలోల సన్న బియ్యం, వరి కి గిట్టు బాటు ధర కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీదన్నారు.ఈ జిల్లాలో ప్రతి గ్రామానికి బీ.టీ రోడ్డు వేయించే బాధ్యత నాది అని తెలిపారు

210 కోట్ల తో మక్తల్ – నారాయణపేట 4 లేన్ రోడ్డు పనులు త్వరలో ప్రారంభం కానున్నాయని తెలిపారు. విద్య, ఉద్యోగం, అభివృద్ధి,సంక్షమం తో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళ్తుందని మంత్రి వాకిటి శ్రీహరి తెలిపారు ఈ కార్యక్రమం లో మంత్రి తో పాటు కాంగ్రెస్ నియోజక వర్గ ఇన్ ఛార్జీ శివ కుమార్ రెడ్డి,

అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్,ఆర్. డి. ఓ రామచంద్ర నాయక్,నీటి పారుదల శాఖ సి.ఈ.ూా ా.చీ రెడ్డి, ఎస్ . ఈ.ు శ్రీధర్,ఈ .ఈ. బ్రహ్మానంద రెడ్డి, రాజేష్, మత్స్య సహకార సంఘం శాఖ జిల్లా అధ్యక్షుడు కాంత్ కుమార్,మక్తల్ మార్కెట్ వైస్ చైర్మన్ గణేష్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు సలీం, పేట మార్కెట్ వైస్ చైర్మన్ కోణంగేరి హనుమంతు, ఎ . ఓ.శ్రీధర్, తహసీల్దార్ లు తదితరులు పాల్గొన్నారు.

## రూ.1200 కోట్లతో మహబూబ్‌నగర్ అభివృద్ధికి భారీ ప్రణాళిక

సమావేశంలో ఆయన ప్రధాన అతిథిగా పాల్గొని మాట్లాడారు.

జిల్లా అభివృద్ధి ప్రణాళికల వివరాలు తెలియజేస్తూ ఎమ్మెల్యే, మహబూబ్‌నగర్ పట్టణంలో రూ.680 కోట్లతో అంతర్గత డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. మిషన్ భగీరథ నీటి సరఫరా ప్రజలకు అనుకూలంగా లేకపోవడంతో, రూ. 220 కోట్ల వ్యయంతో తాగునీటి శుద్ధి మరియు సరఫరా పనులను శరవేగంగా పూర్తి చేయడానికి చర్యలు ప్రారంభించామని వెల్లడించారు.

మున్సిపల్ ఎన్నికల సందర్భంలో ప్రజలు కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థికి మద్దతు ఇవ్వాలని, “అభ్యర్థి ఎవరైనా సరే ం రేవంత్ రెడ్డి మన అభ్యర్థి అన్న భావంతో నిలవాలి” అని పిలుపునిచ్చారు. రిజర్వేషన్ ఏదైనా వచ్చినా కాంగ్రెస్ పార్టీకి ప్రజలు అండగా ఉండాలని సూచించారు.

గత పదేళ్లలో రాని నిధులను కేవలం రెండు సంవత్సరాల్లో మహబూబ్‌నగర్‌కు తెచ్చి అభివృద్ధిని వేగవంతం చేసిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు. మున్సిపాలిటీగా ఉన్న మహబూబ్‌నగర్‌ను మున్సిపల్ కార్పొరేషన్‌గా అభివృద్ధి చేసినట్లు గుర్తు చేశారు. త్వరలో కార్పొరేషన్ ఎన్నికలు జరుగనున్నాయని తెలిపారు. విద్యా రంగ అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని పేర్కొంటూ, మహబూబ్‌నగర్‌లో ఐఐఐటి కళాశాల తరగతులు ప్రారంభమైనట్లు, పాలమూరు యూనివర్సిటీలో లా మరియు ఇంజనీరింగ్ కళాశాలల తరగతులు కూడా ప్రారంభమయ్యాయని వివరించారు. అసెంబ్లీలో మహబూబ్‌నగర్ అంశాలపై మాట్లాడే అవకాశం లభించగా, గత ప్రభుత్వ మోసాలను తేదీలతో సహా బయటపెట్టినట్లు ఆయన తెలిపారు.ఎన్నడూ లేనివిధంగా మహబూబ్‌నగర్ అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని, కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు జిల్లాను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తాయని ఎమ్మెల్యే నమ్మకం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్, పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్, టీపీసీసీ ప్రతినిధి జహీర్ అక్తర్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, సిరాజ్ ఖాద్రీ, సాయి బాబా, అవేజ్, మాజీ కౌన్సిలర్లు మరియు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పేదింటి ఆడబిడ్డ ఎంబీబీఎస్ చదువుకు అండగా నిలుస్తున్న మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి

**కొల్లాపూర్ జనవరి 4 ప్రజా జ్యోతి**

హైదరాబాద్ లో మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి నివాసంలో ఎంబీబీఎస్ రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని ప్రవర్షకు ఆర్థిక సహాయం అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే.వరుసగా ఎంబీబీఎస్ విద్యార్థిని ప్రవర్షకు తన ఎం.జె.ఆర్.ట్రస్ట్ ద్వారా రెండో సంవత్సరం ఫీజు 75 వేలు ఆర్థిక సహాయం అందజేసిన మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి

పెంట్లవెల్లి మండలం జెట్ ప్రోలు గ్రామానికి చెందిన సులిగురి ఉషమ్మ వెంకటయ్య దంపతుల కుమార్తె ప్రహర్ష కు నారాయణపెట్ మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ సీటు రావడంతో ఆర్థిక ఇబ్బందులు వల్ల తమ కుమార్తెను చదివించలేకపోతున్నాం అని గత ఏడాది సోషల్ మీడియాలో పోస్టులు పెట్టడంతో మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి చూసి వెంటనే వారి వివరాలు తెలుసుకొని తన ఎం .జె. ఆర్.చారిటబుల్ ట్రస్టు ద్వారా అ అమ్మాయి ఎంబీబీఎస్ మొదటి సంవత్సరము చదివించారు అలాగేమళ్లీ రెండో సంవత్సరం ఫీజు 75 వేలు రూపాయల ఆర్థిక సహాయం ఆ కుటుంబానికి అందజేశారు,అనంతరం ఆయన మాట్లాడుతూ. ఎంబీబీఎస్ చదువు పూర్తి అయ్యే వరకు ఇంకా రెండు సంవత్సరాల ఫీజు తన ట్రస్ట్ ద్వారానే చెల్లిస్తా అని అమ్మాయికి బరోసా ఇచ్చారు.సోషల్ మీడియా ద్వారా తమ విన్నపాన్ని తెలుసుకొని తమ కుమార్తెను ఎంబీబీఎస్ చదివిస్తున్న మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని అమ్మాయి తల్లిదండ్రులు తెలిపారు.



### అంధుల జీవితాలకు వెలుగు చూపించిన

# లూయిస్ బ్రెయిలీ

**మహబూబ్‌నగర్ జనవరి 04 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

అంధుల కోసం ప్రత్యేక లిపిని సృష్టించి వారి జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయుడు లూయిస్ బ్రెయిలీ దివ్యాంగులశ్రేయస్సుకు శాశ్వత సంకేతమని కలెక్టర్ విజయేందిర బోయి పేర్కొన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని మెట్టుగడ్డ శిశు గృహంలో లూయిస్ బ్రెయిలీ 217వ జయంతి వేడుకలను నిర్వహించారు.కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కలెక్టర్, మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షమ శాఖ అధికారి జరీనా బేగంతో కలిసి కేక్ కట్ చేసి జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన కలెక్టర్, అంధులు సాధారణ ప్రజలతో సమానంగా అన్ని రంగాల్లో ముందుకు సాగేందుకు అనుకూలంగా ఆరు చుక్కల ఆధారిత లిపిని లూయిస్ బ్రెయిలీ రూపొందించారని పేర్కొన్నారు.

దివ్యాంగులు సమావేశంలో తమ సలహాలు, సూచనలు, సమస్యలను వివరించడంతో వాటిని జిల్లా యంత్రాంగం గమనించినట్లు తెలిపారు. ప్రతి నెల మొదటి బుధవారం దివ్యాంగులు, సీనియర్ సిటిజన్ల కోసం ప్రత్యేక ప్రజావాణి నిర్వహిస్తామని, అందులో వచ్చిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షమ అధికారిణి జరీనా బేగం, అంధుల పాఠశాల ప్రిన్సిపల్ రాములు, డాక్టర్ రమ్య, దివ్యాంగులు, వయోవృద్ధులు పాల్గొన్నారు.

## బొలెరో బైక్ ఢీ యువకుడు మృతి

మఖ్తల్ కు వస్తుండగా మఖ్తల్ నుండి సిమెంటులోడుతో ఆత్మకూరు వైపు వెళున్న బోలోరో భూత్పూర్ రిజర్వాయర్ దిగువన డ్యాం క్రాసింగ్ దగ్గర వేగంగా బైకును ఢీకొనగా తలకు తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు. జరిగిన సంఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు ప్రమాదం స్థలానికి చేరుకొని ప్రమాద స్థలాన్ని పరిశీలించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మఖ్తల్ ఆస్పత్రికి తరలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై భాగ్యలక్ష్మ రెడ్డి తెలిపారు

## వసతి గృహ విద్యార్థులకు పండుగలపైన అవగాహన ,ఆటల కార్యక్రమము.



**మునిపల్లి జనవరి 4 ప్రజాజ్యోతి :-**

తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల అభివృద్ధిశాఖ రాష్ట్ర,జిల్లా,అధికారుల ఆదేశానుసారం వసతి గృహ విద్యార్థులకు పండుగులపైన అవగాహనతోపాటు గాలిపటాల ఎగురవేత,కార్యక్రమాన్ని చేపట్టటం జరిగిందని మునిపల్లి యసి,బాలుర విద్యార్థులవసతిగృహము వెల్ఫేర్ ఆఫీసర్ రామప్ప ఒక ప్రకటనలో తెలిపారు.స్థానిక మెడల్ స్కూల్ ఆవరణలో విద్యార్థులకు ఆడించటం జరిగిందని అన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఆటల ద్వారా ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేశారని సంతోషము వ్యక్తం చేశారు.



# ఖాజీపూర్ గ్రామంలో నూతన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ప్రారంభం

### ఖాజీపూర్ గ్రామ సర్పంచ్ యం.సాయప్ప చేతుల మీదుగా ప్రారంభం అభివృద్ధికి మరో ముందడుగు





**మద్దూర్ మండల ప్రతినిధి ప్రజాజ్యోతి జనవరి04:** నారాయణపేట జిల్లా మద్దూర్ మండలంలోని ఖాజీపూర్ గ్రామంలో నూతన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్‌ను గ్రామ సర్పంచ్ యం. సాయప్ప అధికారికంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు సి.చంద్రప్ప ముఖ్య అతిథిగా పాల్గొని గ్రామ అభివృద్ధిపై ప్రసంగించారు.గ్రామంలో కొంతకాలంగా విద్యుత్ సరఫరా లోపాల కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో నూతన ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయడంతో సమస్యలు తీరనున్నాయని తెలిపారు.రైతులు,గృహ వినియోగదారులు,వ్యాపారులకు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని నాయకులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ యం.సాయప్ప మాట్లాడుతూ,గ్రామ ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఖాజీపూర్ గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు.కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు సి. )చంద్రప్ప మాట్లాడుతూ,కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నామని,విద్యుత్,తాగునీరు, )రహదారుల వంటి మౌలిక సదుపాయాలు మరింత మెరుగుపడేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో కె.లాలప్ప,కె.బాలప్ప,చంద్రబాబు గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన ట్రాన్స్ఫార్మర్ ప్రారంభాన్ని విజయవంతం చేశారు.



# వెనుజులా దేశ అధ్యక్షున్ని అరెస్టును ఖండించండి

### సీపీఐ (ఎం-ఎల్) మాస్ లైన్ ఆధ్వర్యంలో ట్రంపు దిష్టి బొమ్మదగ్ధం

**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి జనవరి 04 (ప్రజా జ్యోతి)**

దక్షణ అమెరికా వెనిజులా దేశ సార్వభౌమాదికార నియమాలను ఘోరంగా ఉల్లాంఘిస్తూ వైమానిక దురాక్రమణ దాడులకు పాల్పడి దేశ అధ్యక్షుడు నికోలాస్ మధురో మరియు ఆయన భార్య సిలియా ఫ్లోరెస్‌లను అత్యంత దుర్మార్గ, చట్టవిరుద్ధ పద్ధతుల్లో అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ వెంటనే వెనుజులా దేశం నుండి అమెరికా సైన్యం వెనక్కి వెళ్ళిపోవాలని డిమాండ్ చేస్తూ సిపిఐ(ఎం-ఎల్ ) మాస్ లైన్ ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద అమెరికా అధ్యక్షుడు ట్రంప్ దిష్టి బొమ్మ దగ్ధం చేయడం జరిగింది.ఈ కార్యక్రమానిక సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి కాశీనాథ్ అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీపీఐ (ఎం-ఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి బి రాము పార్టీ జిల్లా నాయకులు ఎం.కాలేశ్వర్ మాట్లాడుతూ.. మూడో ప్రపంచ దేశమైన వెనుజులపై అమెరికా సామ్రాజ్యవాద కుట్రలను ప్రపంచ దేశాలు ఖండించాలని అన్నారు. వెనుజులా దేశ ప్రజలచే ప్రజాస్వామ్యంగా ఎన్నికైన దేశాధ్యక్షుడి పై, ఆయన కుటుంబంపై ఇలాంటి బెదిరింపులు, అరెస్టులు చేయడం అంతర్జాతీయ చట్టాలకు, మానవ హక్కులకు, ఐక్య రాజ్య సమితి నియమ, నిబంధనలకు దేశాల సార్వభౌమత్వాలను ఉల్లంగించడమేనని అన్నారు. వెనిజులా ప్రజల తీర్పుతో ఏర్పడిన ప్రభుత్వాన్ని కూల్చివేయాలనే లక్ష్యంతో అమెరికా సామ్రాజ్యవాదం రాజకీయ, న్యాయ, సైనిక మార్గాల్లో సాగిస్తున్న దాడులే ఇవి అన్నారు. చమురు వంటి సహజ వనరులపై ఆధిపత్యం కోసం ఒక దేశ నాయకత్వాన్ని నేరస్తులుగా ముద్రవేసి అరెస్టు చేయాలనుకోవడం ఆధునిక వలసవాద దురహంకారానికి నిదర్శనం అన్నారు.వెనుజులా అధ్యక్షుడు మధురోపై జరిగిన వ్యక్తిగత దాడులు మాత్రమే కాదుఇవి మొత్తం వెనిజులా ప్రజలపై, వారి స్వాతంత్రంపై



హక్కులపై జరిగిన దాడులని, ఇలాంటి చర్యలు వెనిజులా ప్రజల పోరాట సంకల్పాన్ని బలహీనపరచలేవని,
అంతర్జాతీయ సమాజం ఈ దుర్మార్గమైన అరెస్టు లను వెంటనే ఖండించాలని అన్నారు. వెనిజులా అంతర్గత వ్యవహారాల్లో జోక్యాన్ని తక్షణమే అమెరికా ఆపాలని, ఆ దేశ సార్వభౌమత్వాన్ని, ప్రజాస్వామ్యాన్ని గౌరవించాలని, భారత ప్రభుత్వం కూడా సామ్రాజ్యవాద ఒత్తిళ్లకు లోనుకాకుండా స్వతంత్ర విదేశాంగ విధానాన్ని పాటించాలని,
సామ్రాజ్యవాద దౌర్జన్యానికి వ్యతిరేకంగా నిలిచే వెనిజులా ప్రజల పోరాటానికి భారత్ సమాజం మద్దతుగా నిలబడాలని అన్నారు. వెంటనే వెనుజులా దేశం నుండి అమెరికా వైమానిక బలగాలను వెనక్కి తీసుకోని, అరెస్ట్ చేయబడిన వెనుజులా అధ్యక్షుడు నీకోలాస్ మాదురో తో పాటు అతని భార్య సిలియా ఫ్లోరెస్ లపై పెట్టిన తప్పుడు కేసులను విరమించుకొని విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎం-ఎల్) మాస్ లైన్ మండల కార్యదర్శి బి.నరసింహ, డివిజన్ నాయకులు ప్రశాంత్, పార్టీ టౌన్ కార్యదర్శి కెంచనారాయణ, టౌన్ పార్టీ నాయకులు శివాజీ పి ఓ డబ్ల్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి జయలక్ష్మ, జిల్లా అధ్యక్షురాలు శారద, జిల్లా కార్యదర్శి సౌజన్య, జిల్లా నాయకులు, భాగ్యలక్ష్మ, మంజుల, సత్తెమ్మ, లక్ష్మ, పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు వెంకటేష్, రాజు, మహేష్ ,తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ సర్పంచి ఉపసర్పంచి వార్డు సభ్యులకు మరికల్ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో సన్మానం





**డిసెంబర్-4 మరికల్ (ప్రజా జ్యోతి)**

మరికల్ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో మరికల్ మండలంలోని ఇటీవల ఎన్నికైన సర్పంచి ఉపసర్పంచి వార్డ్ సభ్యులకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. మరికల్ మండల కేంద్రంలో ఆదివారం నంది ఫంక్షన్ హాల్ లో స్థానిక ఎన్నికల్లో సర్పంచి ఉపసర్పంచి వార్డ్ సభ్యులుగా విజయం సాధించిన మరికల్ ధన్వాడ మండలాలకు సంబంధించిన ప్రజాప్రతినిధులకు మరికల్ మండల ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పూలమాల శాలువాలతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా మరికల్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కానుగంటి నారాయణ మాట్లాడుతూ ముదిరాజ్ లు రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో భవిష్యత్తులో ఎమ్మెల్యే ఎంపీ ఎన్నికల్లో కూడా తమ సత్తా చాటి విజయం సాధించాలని పేర్కొన్నారు. ముదిరాజులు విద్యా, రాజకీయం గా ఇంకా ఇతర తదితర అంశాలలో ముందుండి విజయం సాధించాలని సూచించారు ముదిరాజ్ లో ఎవరికి ఏ ఆపద వచ్చినా కలిసికట్టుగా ఒకరికొకరు సహాయం చేసుకోవాలని కోరారు అనంతరం మరికల్ ధన్వాడ మండలాలలో ముదిరాజ్ సర్పంచులుగా ఎన్నికైన గాదం పుల్లప్ప, రాయపొల్ల మొగులన్న మాలే లక్ష్మ రాయుడు ఎన్.రవికుమార్ రేణుక వెంకటయ్య లను సన్మానించారు ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ డిసీసీ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్, పెద్ద విజయ్ సరాఫ్ నాగరాజ్ నీరటి నరసింహులు నాయుడు గౌని శ్రీనివాస్ నో ళ్ల వెంకటేష్ లక్ష్మగారి ఆంజనేయులు ముదిరాజ్ గాదం మల్లేష్ మరికల్ మండల ముదిరాజ్ సంఘం నాయకులు సురిటి చంద్రశేఖర్ బొంబాయి కొండన్న పెంటమీది నర్సింహాలు రఘు రవికిరణ్ సత్యం పటేన్ శ్రీను నర్సిములు నాయుడు గౌని శ్రీనివాసులు పోలేమోని రామకృష్ణ పోలెమెని రమేష్ సురిటి బన్నీ టైలర్ మొగులప్ప అశోక్ వెంకటేష్ రమేష్ పి ఆనంద్ కుమార్ అడిగోని శేఖర్ సహదేవ్ గానేటి రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న తాటిపర్తి సర్పంచ్

### కొత్త వంతెనతో ప్రజలకు ఊరట

**జడ్చర్ల డిసెంబర్ 4 ప్రజా జ్యోతి**

తాటిపర్తి గ్రామానికి ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్న సర్పంచ్ హబీబా ఫసియుద్దీన్ మరోసారి తన పనితీరును చాటుకున్నారు. గ్రామంలోని 1, 2, 3వ వార్డులను కలిపే ప్రధాన రహదారిపై ఉన్న డ్రైనేజీ వంతెన ఇటీవల భారీ వర్షాల కారణంగా కూలిపోవడంతో రాకపోకలు నిలిచిపోయాయి. రైతులు, ఉద్యోగులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఈ విషయాన్ని గ్రామస్థులు సర్పంచ్‌కు తెలియజేయగా ఆమె వెంటనే అధికారులను పిలిపించి పరిస్థితిని సమీక్షంచారు. పాత వంతెనను కొనసాగించడం ప్రమాదకరమని తేలడంతో దాన్ని కూల్చివేసి నూతనంగా బలమైన నిర్మాణంతో వంతెన నిర్మించాలని ఆదేశాలు జారీ చేశారు. పనులు వేగంగా పూర్తికావడంతో రవాణా తిరిగి సాధారణం అయింది.కొత్త వంతెనతో ఇప్పటికీ, భవిష్యత్తులోనూ గ్రామానికి సురక్షత రాకపోకలు కొనసాగుతాయని ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ మద్ద రాఘవేందర్, వార్డు సభ్యులు మిట్ట నరేందర్, గోపే లక్ష్మనారాయణ, మాజీ సర్పంచ్ ఆకుల వెంకటయ్యతో పాటు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# అన్ని రంగాల్లో సమగ్ర పురోగతి

**- మహబూబ్‌నగర్‌ను ఆదర్శ నగరంగా తీర్చిదిద్దుతున్నాం**

**- పార్కులు, పారిశుద్ధ్యం, పచ్చదనం, ప్రజల అవసరాలకనుగుణంగా అభివృద్ధి పనులు : ఎమ్మెల్యే ఎన్నం శ్రీనివాస్ రెడ్డి**





**మహబూబ్‌నగర్ జనవరి 04 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

మహబూబ్‌నగర్ నగరాన్ని అన్ని రంగాల్లో సమగ్ర అభివృద్ధితో అద్భుత నగరంగా తీర్చిదిద్దేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే ఎన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ముడా నిధులతో నగరంలో చేపట్టిన పలు అభివృద్ధి పనులను ఆయన ఆదివారం ముఖ్య అతిథిగా ప్రారంభించారు. నగర ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు, పారిశుద్ధ్యం, పచ్చదనం, మహిళా సాధికారతతో కూడిన అభివృద్ధి అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. అలీస్ మార్ట్ వెనుక ఏర్పాటు చేసిన చిల్డ్రన్ పార్క్ ద్వారా చిన్నారులకు వినోదంతో పాటు ఆరోగ్యకర వాతావరణం కల్పించామని ఎమ్మెల్యే తెలిపారు. పాత తోటలోని పోచమ్మ దేవాలయం సమీపంలో, అంబేద్కర్ కాలనీలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన షెడ్లతో భక్తులకు సౌకర్యాలు మెరుగుపడ్డాయని వివరించారు. తెలంగాణ చౌరస్తాలోని బాలికల వసతి గృహంలో ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్ ద్వారా విద్యార్థినులకు శుద్ధ త్రాగునీరు అందుబాటులోకి వచ్చిందన్నారు.వేంకటేశ్వర కాలనీలోని శ్రీ హయగ్రీవ స్వామి దేవాలయం సమీపంలో పార్క్ అభివృద్ధి చేయడంతో పాటు, హౌసింగ్ బోర్డులో మహిళల కోసం ప్రత్యేక ఓపెన్ జిమ్ ఏర్పాటు చేసి, పునర్నిర్మించిన పార్క్‌ను ప్రజల వినియోగానికి అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. ఇవన్నీ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని రూపొందించిన అభివృద్ధి కార్యక్రమాలేనని ఆయన అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు సమానంగా సంక్షమం, అభివృద్ధి అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ దృఢ సంకల్పమని స్పష్టం చేశారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు నిరాశ మిగిల్చిందని విమర్శిస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత నిర్వీర్యమైన వ్యవస్థలను పునర్నిర్మిస్తూ సంక్షమ పథకాలను క్రమబద్ధంగా అమలు చేయడంతో పాటు పట్టణాభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పచ్చదనం, పరిశుభ్రత, ఆధునిక సౌకర్యాలతో మహబూబ్‌నగర్ నగరాన్ని ఆదర్శ నగరంగా తీర్చిదిద్దేందుకు నిరంతర కృషి కొనసాగుతుందని, ప్రజల సహకారంతో ఈ లక్ష్యన్ని తప్పకుండా సాధిస్తామని ఆయన నమ్మకం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, మాజీ కౌన్సిలర్లు మరియు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యం

**- వన్ టౌన్ పరిధిలో విస్తృత అవగాహన కార్యక్రమాలు**

**- రవాణా శాఖ ప్రచార వాహనంతో కాలనీల్లో ట్రాఫిక్ నియమాలపై ప్రజలకు సందేశం**

**మహబూబ్‌నగర్ జనవరి 04 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా మహబూబ్‌నగర్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం విస్తృత ప్రజా అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా ఎస్పీ దరావత్ జానకి ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమాలను వన్ టౌన్ ఇన్స్పెక్టర్ అప్పయ్య ఆధ్వర్యంలో, సబ్ ఇన్స్పెక్టర్ సీనయ్యతో పాటు పోలీసు సిబ్బంది సమన్వయంతో చేపట్టారు. రవాణా శాఖ ప్రచార వాహనాన్ని వినియోగిస్తూ, పోలీస్, రవాణా శాఖలు సంయుక్తంగా ప్రజలకు ట్రాఫిక్ నియమాల ప్రాముఖ్యతపై ఆడియో, విజువల్ సందేశాలు ప్రసారం చేశాయి. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపరాదని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా నాణ్యమైన హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనదారులు సీట్ బెల్ట్ వినియోగం అలవరచుకోవాలని అధికారులు సూచించారు.

అధిక వేగం, ర్యాష్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్, మద్యం సేవించి డ్రైవింగ్, మొబైల్ ఫోన్ వినియోగం వంటి ప్రమాదకర అలవాట్లకు దూరంగా ఉండాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరి జీవితం అమూల్యమైందని, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా మన ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా కాపాడగలమని అవగాహన కల్పించారు. వన్ టౌన్ స్టేషన్ పరిధిలోని వివిధ కాలనీల్లో నిర్వహించిన ఈ అవగాహన కార్యక్రమాల్లో పెద్ద సంఖ్యలో స్థానికులు పాల్గొన్నారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి పౌరుడు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటిస్తూ పోలీస్ శాఖకు సహకరించాలంటూ జిల్లా పోలీస్ శాఖ విజ్ఞప్తి చేసింది.



# జాతీయ స్థాయిలో రాణించాలి



**- మహబూబ్‌నగర్ క్రీడాకారులకు ఎమ్మెల్యే ఎన్నం శ్రీనివాస్ రెడ్డి పిలుపు**

**- క్రీడా మైదానం అభివృద్ధికి రూ.16 కోట్లు**

**- క్రమశిక్షణ, క్రీడాస్ఫూర్తితో ముందుకు సాగాలని సూచన.**

**మహబూబ్‌నగర్ జనవరి 04 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన క్రీడాకారులు జాతీయ స్థాయిలో రాణించి జిల్లాకు, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే ఎన్నం శ్రీనివాస్ రెడ్డి ఆకాంక్షించారు. మహబూబ్‌నగర్ జిల్లా వాలీబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, ఆయన జన్మదినాన్ని పురస్కరించుకుని కాంగ్రెస్ నాయకుడు మథిన్ సహకారంతో జిల్లా స్టేడియంలో నిర్వహించిన వాలీబాల్ రూరల్ టోర్నమెంట్‌ను ఆయన ముఖ్య అతిథిగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మహబూబ్‌నగర్ నుంచి పలువురు క్రీడాకారులు గతంలో భారతదేశానికి అంతర్జాతీయ స్థాయిలో ప్రాతినిధ్యం వహించిన విషయం గర్వకారణమని చెప్పారు. కోరియా, జపాన్ దేశాల తరహాలో క్రీడా రంగ అభివృద్ధి లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం స్పోర్ట్స్ యూనివర్సిటీ స్థాపనకు చర్యలు తీసుకుంటోందని వివరించారు.

క్రీడాకారులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి క్రమశిక్షణతో శిక్షణ పొందాలని, గెలుపుఓటములను సమానంగా స్వీకరిస్తూ క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించాలని ఆయన సూచించారు. క్రీడాకారులకు అవసరమైన మౌలిక వసతులు, సదుపాయాల కల్పనలో తనవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు.

త్వరలోనే రూ.16 కోట్ల వ్యయంతో జిల్లా క్రీడా మైదానం అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. ఈ కార్యక్రమం ద్వారా మహబూబ్‌నగర్ జిల్లా క్రీడా రంగం మరింత ముందుకు సాగుతుందనే నమ్మకం వ్యక్తం చేశారు. అనంతరం నిర్వాహకులు ఏర్పాటు చేసిన కేక్‌ను కట్ చేసి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వినోద్ కుమార్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు ఖాజా పాషా, అంజద్, ప్రశాంత్, హ్యాండ్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు రజినీకాంత్ రెడ్డి, పార్టీ నాయకులు చెన్న వీరయ్య, శేఖర్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ జీవో 252ను సవరించాలి

## –టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాటికొండ కృష్ణ




**నాగర్ కర్నూల్ జనవరి 4 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**
జీవో నెంబర్ 252 ను సవరించాలని టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తాటికొండ కృష్ణ స్టేట్ కౌన్సిల్ సభ్యులు రామచంద్రయ్య నాగర్ కర్నూలు జిల్లా అధ్యక్షుడు పరిపూర్ణం ప్రధాన కార్యదర్శి వెంకటేష్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో టిడబ్ల్యూజేఎఫ్ 2026 నూతన జిల్లా మొదటి సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా రాష్ట్రఉపాధ్యక్షలు తాటికొండ కృష్ణ అధ్యక్షలు ఏ పరిపూర్ణం ప్రధాన కార్యదర్శి వెంకటేష్ మాట్లాడుతూ టిడబ్ల్యూజేఎఫ్ సంఘ విధివిధానాలను తూచా తప్పకుండా ఎలాంటి లోటుపాట్లు లేకుండా సజావుగా నిర్వహించుకోవాలని తాలూకా నూతన కమిటీలను వేసుకోవాలని జర్నలిస్టులకు దిశా నిర్దేశం చేశారు అనంతరం మండల స్థాయి విలేఖరి నుండి జిల్లా స్థాయి విలేఖరుల వరకు వస్తున్న సమస్యలను పరిష్కరించుకుంటూ వెళ్తామన్నారు. మండలాల్లో చురుకుగా ప్రజా ఆకర్షణీయమైన వార్తలు రాసే వారిని గుర్తించే కార్యక్రమాలు కూడా చేపట్టి వారిని సత్కరించే కార్యక్రమాలు కూడా టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో చేపడతామన్నారు తెలంగాణ రాష్ట్రం 252 జీవో తీసుకువచ్చి జర్నలిస్టుల్లో గందరగోళం రేపుతున్నాయని మండిపడ్డారు ఈ జీవోను సవరించి వెంటనే జర్నలిస్టులకుఆమోదయోగ్యమైన విధానాలను పాటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సూచించారు జర్నలిస్టులు ప్రజలలో గ్రామాల్లో తిరుగుతూ ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రభుత్వాలు చేపడుతున్న పన్నుల పట్ల ప్రజలకు అందుతున్న విషయాలను ఇరువురి మధ్య వారదిలా జర్నలిస్టులు పనిచేయాలన్నారు అంతేకానీ ప్రెస్ మీట్ ల కోసం గంటల తరబడి కాలయాపన చేయాల్సిన అవసరం లేదన్నారు ప్రతి వార్తను ప్రజా సమస్యల కోణంలో ప్రభుత్వానికి వివరించే విధంగా రాస్తూ ప్రజల సమస్యలు తీరే విధంగా ఉండాలన్నారు రాసే వార్తలను బట్టి జర్నలిస్టులకు బెదిరింపులు కూడా వస్తుంటాయని అలాంటప్పుడు మన టీ డబ్ల్యూ జె ఎఫ్ జర్నలిస్టు లు పాటించే వృత్తి ధర్మానికి అండగా నిలుస్తుంది అన్నారు. విలేకరులు మాట్లాడుతూ టిడబ్ల్యూజేఎఫ్ సూచనలను అనుసరించి తూచా తప్పకుండా పాటిస్తామని తెలిపారు. అనంతరం జిల్లా సహాయ కార్యదర్శిగా అచ్చంపేటకు చెందిన ప్రజా జ్యోతి షఫీ, కల్వకుర్తి మెట్రో పత్రిక నరేష్

ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా నాయకులు జిల్లా ఉపాధ్యక్షలు చారకొండ వెంకటేష్ సహాయ కార్యదర్శిలు బచ్చలకూర కురుమయ్య బంగారయ్య కోశాధికారి బాదం పరమేష్ కొల్లాపూర్ తాలూకా అధ్యక్షలు జలకం మద్దిలేటి జిల్లా కార్యవర్గ సభ్యులు జల్లాపురం సురేందర్ మల్లేష్, తరుణ్ విలేకరులు పాల్గొన్నారు

# చెస్ పోటీ విజేతలకు నగదు బహుమతి,మెడల్స్ అందజేత

**నాగర్ కర్నూల్ : జనవరి 04 ప్రజా జ్యోతి**
తోటపల్లి సుబ్బయ్య శతజయంతి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం పాలెంలోని వెంకటేశ్వర కళ్యాణమండపంలో జరిగిన అండర్ 16 మండల
స్థాయి పోటీలలో గెలుపొందిన విజేతలకు ముఖ్య అతిథి వ్యవసాయ కళాశాల అసోసియేటెడ్ డీన్ డాక్టర్ పుష్పవతి నగదు పురస్కారాన్ని,మెడల్స్, సర్టిఫికెట్లను అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థి స్థాయి నుండి మేధాశక్తి పెంచుటకు మానసిక ఉల్లాసానికి ఆటలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు.మండలంలో 20 పాఠశాలల నుండి 60 మంది విద్యార్థులు పాల్గొనగా ప్రథమ బహుమతి బిజినపల్లి సోషల్ వెల్ఫేర్ విద్యార్థి మానస్ కు 5 వేల నగదు,రెండో బహుమతి శశిధర్ కు 3వేల నగదు,మూడవ బహుమతి వేదాంశ పాఠశాలకు చెందిన జునాద్ నవాజ్ కు 2వేలు,నాలుగో బహుమతి బిజినపల్లి పాఠశాలకు చెందిన యాస్మిన్ కు,వడ్డేమాన్ పాఠశాల చెందిన త్రినేత్ర,వైష్ణవి లకు వెయ్యి రూపాయల నగదు అందజేశారు.పాల్గొన్న విద్యార్థులందరికీ ధ్రువీకరణ పత్రంతో పాటు మెడల్స్ అందజేశారు.అనంతరం పాలెం పూర్వ విద్యార్థుల సమక్షంలో పోటీదారులకు




భోజనవ సతి కల్పించారు.కార్యక్రమంలో గాడి సురేందర్, మోహన్ బాబు,రఘు బాబు,దీప్తి,వేదంశ్,పి.కృష్ణ గౌడ్,మహిపాల్ రెడ్డి,కోచ్లు సంతోషి గీత వైష్ణవి , జగదీష్ విద్యార్థులు పాల్గొన్నారు.

# జడ్చర్లలో బెల్ట్ మాఫియా పెచ్చరిల్లుతోంది

## నియంత్రణలో విఫలమవుతున్న యంత్రాంగంపై ప్రజల్లో అవిశ్వాసం

**జడ్చర్ల, జనవరి 04, ప్రజా జ్యోతి**
గ్రామాల్లోనూ పట్టణాల్లోనూ అర్ధరాత్రి వరకూ మద్యం విక్రయాలు సాగుతున్నా, ఎక్సైజ్ విభాగం మాత్రం పెద్దగా చర్యలు తీసుకోకపోవడం ప్రజల్లో తీవ్ర వ్యతిరేకతకు దారితీస్తోంది. జడ్చర్ల నియోజకవర్గం రాజాపూర్, బాలానగర్, మిడ్జిల్, దేవరకద్ర పరిధిలోని భూత్పూర్, మూసాపేట మండలాల వరకు అక్రమ బెల్ట్ షాపులు పెచ్చరిల్లుతున్నాయి. నియంత్రణ లేకపోవడం ప్రభుత్వ పనితీరుపై అవిశ్వాసాన్ని మరింతగా పెంచుతోందనే అభిప్రాయం ప్రజల్లో వ్యక్తమవుతోంది.గ్రామాల గుండె భాగాలలోకే చొచ్చుకొచ్చిన ఈ మద్యం మాఫియా, ప్రజల ఆరోగ్యం, కుటుంబ సౌఖ్యం, గ్రామీణ శాంతిభద్రతలను దెబ్బతీస్తోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఫిర్యాదులు చేసినా అవి ఎక్కడో ఆగిపోవడం, అక్రమాలకు పరోక్ష ప్రోత్సాహం లభిస్తున్నట్టే భావన కలిగిస్తోందని వారు అంటున్నారు.జడ్చర్ల పరిశ్రమల కేంద్రంగా మారుతున్న వేళ, ఉపాధి కోసం వలసవస్తున్న వేలాది మందిని లక్ష్యంగా చేసుకుని మాఫియా మధ్యవర్తుల ద్వారా నెట్‌వర్క్‌ను విస్తరిస్తోందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. చిన్నపిల్లల చదువుల నుంచి కుటుంబ కలహాలు, గృహహింస, ప్రమాదాలు, దొంగతనాల వరకు ఈ బెల్ట్ షాపుల ప్రభావం పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది.ఈ నేపథ్యంలో అమలుకర్తల నిర్లక్ష్య వైఖరి ప్రజల్లో మరింత అనుమానాలు రేకెత్తిస్తోంది. కేవలం ఎక్సైజ్ శాఖే కాకుండా, ప్రజా ప్రతినిధులు మరియు పైస్థాయి అధికారి వర్గం తక్షణమే జోక్యం చేసుకుని, అక్రమాలకు ఆశ్రయం లభిస్తున్నదా అనే అంశంపై సమగ్ర విచారణ జరపాలని స్థానికులు కోరు తున్నారు. అక్రమ నెట్‌వర్క్‌ను పూర్తిగా కట్టడి చేసి, “చట్టమే పరమాధికారం” అనే సందేశం



స్పష్టంగా వెళ్లాలని వారు డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో బెల్ట్ మాఫియా మరింత బలపడే ప్రమాదం ఉందని గ్రామస్థులు హెచ్చరిస్తున్నారు. ఈ సమస్యను ఒక సాధారణ అంశంగా కాకుండా ు ప్రభుత్వ పాలన విశ్వసనీయతకు సంబంధించిన కీలక పరీక్షగా చూడాలనే సమయం ఆసన్నమైందని వారు స్పష్టం చేస్తున్నారు.

# గ్రంథాలయ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

## ఇంచార్జి లైబ్రేరియన్ వి. లక్ష్మ.








**సదాశివపేట ,జనవరి 4 (ప్రజాజ్యోతి)**
:సదాశివపేట పట్టణములో గల గ్రంథాలయ సేవలను ప్రజలు ,ఉద్యోగులు,విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఇంచార్జి లైబ్రేరియన్ వి.లక్ష్మ తెలిపారు.ప్రజాజ్యోతి తో వారు మాట్లాడుతూ గ్రంథాలయంలో అన్ని రకాల వారి కి ఉపయోగపడే విజ్ఞాన సమాచార పుస్తకాలు,మ్యాగజీన్లు,న్యూస్ పేపర్లు,పోటీ పరీక్షలకోసం ఉపయోగపడే విజ్ఞాన పుస్తకాలు అందుబాటులోఉన్నాయని తెలిపారు.పేద ,బడుగు,బలహీన ,మధ్యతరగతి ప్రజలు ఉద్యోగాలు సాధించేందుకు అవసరమయ్యే పుస్తకాలున్నాయని వివరించారు.ప్రభుత్వము ఎంతో ఖర్చును భరించి పుస్తకాలను కొనుగోలు చేస్తుందని,ప్రజలందరూ వాటివిలువను గుర్తించి జ్ఞన సముపార్జనకు ఉపయోగించుకోవాలని,ఉద్యోగ ,ఉపాధి, అవకాశాలు అందిపుచ్చు కోవాలని పిలుపునిచ్చారు.సంగారెడ్డి జిల్లాకేంద్రంలో గల గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో గ్రంథాలయ సేవలను ఉపయోగించుకొని ,ఎలాంటి ఖర్చు లేకుండా ,పుస్తకాలను, మ్యాగజైన్స్,న్యూస్ పేపర్లు చదివి,ఎంతోమంది విద్యార్థులు ఉన్నత స్థాయి ఉద్యోగాలు సాధించారని సంతోషం వ్యక్తం చేశారు. సదాశివపేట పట్టణము, మండలంలోని,ప్రజలు విద్యార్థులు,ప్రతిఒక్కరు గ్రంథాలయ విజ్ఞాన భాండాగార , అధ్యయనం తో జ్ఞనాన్ని పొందాలని కోరుతున్నారు.

# మహిళా ఉద్యమం శక్తి మార్గదర్శి సావిత్రి బాయి ఫూలే

**చిన్నంబావి జనవరి,4 (ప్రజాజ్యోతి)**
చిన్నంబావి, మండల పరిధిలోని బెక్కెం గ్రామ పంచాయతీ కార్యాలయంలో నూతన పాలకవర్గం ఆధ్వర్యంలో దేశ తొలి మహిళా.ఉపాధ్యాయురాలు, సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే 195వ జయంతి వేడుకలను సర్పంచ్ కమలాబాయి అధ్యక్షతన శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం మహిళా మణులందరికీ జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ కమలాబాయి మాట్లాడుతూ.సావిత్రి బాయి పూలే భారతదేశంలో తొలి మహిళా.ఉపాధ్యాయురాలిగా,గొప్ప సంఘసంస్కర్తగా చరిత్రలో నిలిచారని అన్నారు. ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యమని నమ్మి, తన భర్త జ్యోతీరావ్ పూలేతో కలిసి 1848లో పూణేలో తొలి బాలికల పాఠశాలను ప్రారంభించారని గుర్తు చేశారు. కులవ్యవస్థ, పితృస్వామ్యానికి వ్యతిరేకంగా శూద్రులు, అస్పృశ్యులు,మహిళల హక్కుల కోసం పోరాడిన మహనీయురాలని తెలిపారు.సావిత్రిబాయి పూలే ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని సమాజం ముందుకు సాగాలని.పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు ధారాసింగ్, కాంతయ్య గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, మహిళలు, గ్రామస్థులు పాల్గొన్నారు.



# ప్రజాప్రభుత్వానికి,ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

**ప్రజామోదముతోఅధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయాలి.**
**ఈ నెల 18న ,ఖమ్మంలో జరిగే బహిరంగ సభకు ప్రజలు ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున హాజరు కావాలి.**
**హాజరు కానున్న 40దేశాల ప్రతినిధులు.**
**భారత గడ్డపై 100 సంవత్సరాలు పూర్తిచేసుకున్న భారత కమ్యూనిస్టు పార్టీ. సి పి. ఐ కరపత్రాలను విడుదల చేసిన నాయకులు.**





**సదాశివపేట/మునిపల్లి జనవరి 4 (ప్రజా జ్యోతి):**
తెలంగాణ రాష్ట్ర ప్రజలకు,ప్రభుత్వానికి,ప్రజలకు అధికారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు సదాశివపేట,మునిపల్లి మండలములో నీ సి పి ఐ నాయకులు.ఆదివారం రోజున సదాశివపేట పట్టణము లోని సి పి ఐ కార్యాలయంలో పార్టీ కరపత్రాలను విడుదల చేశారు.ఈ సందర్భంగా జిల్లా నాయకులు తాజోద్దీన్,మునిపల్లి మండల నాయకులు.గంగమ్మ,దండు లక్ష్మ,శివలీల ,సరస్వతీ, లు మాట్లాడారు.భారత గడ్డపై సి పి ఐ పార్టీ 100సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా,ఈ నెల 18న,అఖిలభారత కమ్యూనిస్టు పార్టీ,ముగింపు ఉత్సవాలను జరుపుకుంటుందని వెల్లడించారు.ఈ సమా వేశానికి ప్రపంచములోని 40 దేశాల పార్టీ ప్రతినిధులు,అభిమా నులు,సానుభూతిపరులు హాజరుకావడం జరుగుతుందని తెలిపారు.భారత దేశంలోఅధికారంలో ఉన్న బీజేపీ,,తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయాలని వారు డిమాండు చేశారు.ప్రజలు ప్రభుత్వాలు చేసిన హామీలపై ఎంతో ఆసక్తి చూపిస్తున్నారని అన్నారు.ఆశలను వమ్ము చేస్తే సరైన సమయంలో తగిన తీర్పులు ఇచ్చిన సందర్భాలను గుర్తుచేశారు.1925 వ సంవత్సరములో నీ డిసెంబర్ 26 న సి పి ఐ పార్టీ ఆవిర్భవించిందని వివరించారు.అప్పటి నుండి ఇప్పటి వరకు దేశములోని అన్ని రాష్ట్రాలు,జిల్లాలు,మండలాలు,మారుమూలగ్రామాల వరకు ప్రజా సమస్యలపైన పోరాడుతూ ప్రభుత్వాలపై ప్రజలకు రాజ్యాంగం ఇచ్చిన హక్కులను అమలుచేసేల కృషిచేస్తుందన్నారు.భూమి కోసం,భుక్తికోసం,వెట్టిచాకిరి విముక్తి కోసం నిజాం నిరంకుశ పాలన ప్రభుత్వాన్ని గద్దె దించేసినదని అన్నారు.తెలంగాణ సాయుధ పోరాటంలో నాలుగున్నర వేలమంది ప్రజల ప్రాణ త్యాగాలతో మూడువేల గ్రామాల విముక్తికై 10 లక్షల ఎకరాల భూమిని పంచింది అని అన్నారు.అనేకమంది వీరులకు జన్మ ఇచ్చి ఆ స్ఫూర్తితో నేటికి తెలంగాణ అంటే పోరాటాల గడ్డగా భాసిల్లుతోంది అన్నారు.సంగారెడ్డి జిల్లాలో నీ సంగారెడ్డి,సదాశివపేట,జహీరాబాద్,తదితర పట్టణాల్లో నీ పేద ప్రజలకు ఇళ్ల స్థలాలు,ఇప్పించటము జరిగిందని అన్నారు.దేశములో ,రాష్ట్రములో,పేదలకు రావాల్సిన హక్కులపై,ప్రభుత్వ పథకాలపై ఉద్యమాలను నిరంతరము కొనసాగిస్తుందని అన్నారు.దేశములో నెలకొంటున్న నేటి పరిస్థితుల్లో కమ్యూనిస్టులు మరింత బలపడాలని,వామపక్ష ,పురోగామి శక్తులు ప్రజాతంత్ర వాదులు ఐక్య ఉద్యమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు.

# పెద్దలోడినూతన పాలకవర్గాన్ని సన్మానించిన బిఆర్ఎస్ నాయకులు

**మునిపల్లి జనవరి 4 ప్రజాజ్యోతి :-**
మునిపల్లి మండలం పెద్ద లోడి సర్పంచ్ హనుమంత్ రాజు ఉప సర్పంచ్ మన్నె ప్రేమనంద్ తొమ్మిది మంది వార్డు సభ్యులు కుమ్మరి అంజయ్య పత్తి శివకుమార్ పెట్లోళ్ల జయమ్మ ఆది రత్నం మన్నన్ పల్లి జనార్దన్ కోర్మనీ భారతమ్మ సూర్ణ మౌనిక మన్నే వినోద్ రావు ఎన్నికైన సందర్భంగా నూతన పాలకవర్గాన్ పి ఎస్ ఆర్ గార్డెన్లో నేడు సన్మానించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ౹ూా= ఫౌండేషన్ చైర్మన్ పైతర సాయికుమార్ ఈ సందర్భంగా సాయికుమార్ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచులు గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని ప్రజలతో మమేకమై ఉండాలనివారికి సూచించారు రెండవసారి ఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి388 మెజార్టీతో ఎన్నిక కావడం పట్ల గ్రామ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలులితెలియజేశారు
కార్యక్రమంలోమండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ ఎంపిటిసి



చిట్కుల వెంకటేశం గ్రామ పార్టీ అధ్యక్షులు మొగులయ్య మండల బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు మేతరి రాజు చిట్కుల సుధాకర్, ప్రహ్లాద్, నరేష్, జగదీశ్వర్. సుధాకర్, శేంకర్,శ్రవణ్,మండల ఎస్సీ సెల్ నాయకులు తుడుము దుర్గయ్య బుర్ర సురేష్నాయకులు కనకయ్య, మల్లేశం,ప్రసాద్, ప్రవీణ్,లోకేష్,యువకులు తదితరులు పాల్గొన్నారు

# సంగారెడ్డి జిల్లామునిపల్లి మండలకురుమ సంఘం కమిటీ ఎన్నిక

**మునిపల్లి జనవరి 4 ప్రజాజ్యోతి:-**
ఈరోజు మనిపల్లి మండలంలోని తాటిపల్లి గ్రామంలో మునిపల్లి మండల కురుమ సంఘం ఎన్నిక కొరకు మండల కురుమ సంఘం నాయకులతో జిల్లా కురుమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ పైతర సాయికుమార్ కురుమ సంఘం సీనియర్ నాయకులు శశి కుమార్ చిట్కుల వెంకటేశం, బండారి పాండు ఆధ్వర్యంలో మండల కురుమ సంఘం అధ్యక్షులుగాతాటిపల్లి మల్లేశం వర్కింగ్ ప్రెసిడెంట్ చిటుకుల సుధాకర్ ఉపాధ్యక్షులుగా హైదిలాపురం బక్కన్న ప్రధాన కార్యదర్శిగా లింగంపల్లి సుధాకర్సహాయ కార్యదర్శిగా మేతరి యాదయ్య కోశాధికారిగా మన్నాన్పల్లి నర్సింహులు సలహాదారులుగా మేల సంఘం శ్రీనివాస్ ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో పెద్దలోడి సర్పంచ్హనుమంతు రాజు కల్లపల్లి సర్పంచ్ గొల్ల నరసమ్మ దండు బక్కన్న గొల్ల చంద్రన్న కక్కిరాడ విట్టల్ బుర్ర సురేష్ హనుమంత్ ప్రహ్లాదు పోచారం అంజయ్య బేలూరు యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



# పిఆర్టీయు క్యాలెండరు ఆవిష్కరణ



**నాగర్ కర్నూల్ : 04 జనవరిప్రజా జ్యోతి**
పి.ఆర్.టి.యు జిల్లా శాఖ ఆధ్వర్యంలో 2026 సంవత్సరపు నూతన క్యాలెండర్ను ఆదివారంజిల్లా ఏ.రమేష్ కుమార్ ఆవిష్కరించారు.ఈ సందర్బంగా మాట్లాడుతూ పండితులందరూ తమ పాఠశాలలో భాషకు సంబంధించిన అన్ని అంశాలలో విద్యార్థులు భాషల పట్ల అభిమానం పెంచుకుంటేనే ఇతర సబ్జెక్టులను సులువుగా అర్థం చేసుకోవడానికి వీలంటుందన్నారు.ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు విజయ్ కుమార్మాట్లాడుతూ మన ప్రభుత్వ పాఠశాలలో భాషా ఉపాధ్యాయులు భాషల పట్ల చాలా అద్భుతంగా అభివృద్ధిని కలిగిస్తున్నారని, ఈ భాషల వలన విద్యార్థులు ఎన్నో సమాజానికి సంబంధించిన మంచి విషయాలను తెలుసుకుంటారని,రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే ఉపాధ్యాయ ఉద్యోగులకు పిఆర్సిని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో భాషా ఉపాధ్యాయులు మల్లయ్య,శ్రీనివాస్ గౌడ్,కురుమూర్తి,గోపాల చారి, లక్ష్మయ్య,రాజు నాయక్,రామచంద్రం,తగిలి శ్రీను, సుదర్శన్,విష్ణు,శేఖర్,భాస్కర్,ఐజూా సిబ్బందినాగేంద్రం,వెంకటేశ్వర్లు శెట్టి,కిరణ్ కుమార్,నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్,ఉప సర్పంచ్ వార్డు సభ్యులకు సన్మానం

**నాగర్ కర్నూల్ : జనవరి 04ప్రజా జ్యోతి**
నాగర్కర్నూలు జిల్లా మాల ఎడ్యుకేషనల్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఇటీవల జిల్లాలో జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన మాల సమాజానికి చెందిన సర్పంచులు,సభ్యులకు,ఉపసర్పంచులకు సన్మానించారు.ఈ సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర నాయకులు,ప్రజా ప్రతినిధులు తమ సందేశాలలో మాలజాతి అభ్యున్నతి కోసం ఐక్యత,ఆత్మగౌరవం,పరస్పర సహకారం ఎంతో అవసరమని,ప్రతి గ్రామంలో ఇంటింటా పిల్లలను, యువతను విద్యావంతులుగా తీర్చిదిద్దడంలో ప్రజా ప్రతినిధులు కీలక పాత్ర పోషించాలన్నారు. అభిప్రాయ భేదాలను పక్కనపెట్టి అభివృద్ధి కోసం ప్రతి గ్రామంలో అందరినీ కలుపుకొని కలిసికట్టుగా ముందుకు సాగాలని,రాబోయే రోజులలో మాల జాతిని రాజకీయంగా మరింత చైతన్యవంతం చేస్తూ,రాబోయే ఎన్నికల్లో మన జాతి బిడ్డలకు మనస్ఫూర్తిగా సహకరించి గెలిపించుకోవాలనిన్నారు.కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కురుమయ్య,రాష్ట్ర కార్యదర్శి రమేష్,గాజుల శ్రీనివాస్,మనోహర్,గోవర్ధన్,డాక్టర్ చెన్నయ్య, ఎద్దుల రాధాకృష్ణ,కోటేష్, వెంకటేష్ జిహెచ్ఎం, విద్యాసాగర్,అవుట చెన్నయ్య,యాదయ్య, శోభన్ బాబు,నరసింహ తదితరులు పాల్గొన్నారు.



# కొప్పునూర్ ఎస్సీ హాస్టల్లో ప్రపంచ బ్రెయిలి దినోత్సవం

**చిన్నంబావి,జనవరి 4 (ప్రజాజ్యోతి)**



చిన్నంబావి : మండల పరిధిలోని కొప్పునూర్ గ్రామ ఎస్సీ బాలుర వసతిగృహంలో ఉదయం ప్రార్థన సమయంలో ఇంచార్జి వసతిగృహ సంక్షమ అధికారి రవీందర్ రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ. ఈరోజు బ్రెయిలీ జయంతి.అతని పేరు మీరెప్పుడైనా విన్నారా?విననివారు ఎవరైనా ఉంటే కొంతవరకు తెలుసుకునే ప్రయత్నం చేద్దాం.బ్రెయిలీ తన చిన్నతనంలోనే ప్రమాదవశాత్తు చూపు పూర్తిగా కోల్పోయాడు.చూపులేనివాళ్ల బాధలు ఎలా ఉంటాయో అనుభవపూర్వకశీగా గమనించాడు.అలాంటి బాధ ఇంకెవ్వరు పడకూడదు అనుకుని తన దృఢ సంకల్పం తో ఆరు చుక్కల లిపిని తానే స్వయంగా అభివృద్ధి చేసి,చూపులేని ఎందరో జీవితాల్లో వెలుగులు నింపారు.చూపులేని వాళ్ళు జీవితంలో ఎలాంటి కష్టం ఎదురైనా భయపడకుండా,న్యూనతా బాధతో బతకకుండా ఆదిగమించాలి అనేవారట.చూపులేనివాళ్లు మిగతా అందరిలాగే మరో మార్గం చూసుకోవాలనే సంకల్పం ఉన్నవారికి స్ఫూర్తి నిచ్చారు.ఆయన ఆవిష్కరించిన లిపి ఇప్పుడు ఎందరో జీవితాలలో ఆశాకిరణమై సగర్వంగా ముందుకు నడిపిస్తుంది.మన ఇంట్లో ఒక్క క్షణం కరెంట్ పోతేనే తట్టుకోలేము.అలాంటిది అసలు చూపే లేకుంటే జీవితాంతం ఎలా గడపాలో ఊహించడం కూడా కష్టమే.అలాంటి చూపులేనివాళ్ళ జీవితాలలో తను పరిచయం చేసిన లిపితో ఎందరో జీవితాల్ని మార్చాడు.ప్రభుత్వం నిర్వహిస్తున్న అంధుల ఆశ్రమ పాఠశాలల్లో అలాంటి ఎందరో విద్యార్థులు చేరి,పేరుకే మేము అంధులం.ప్రతిభలో మాత్రం కాదని మిగతా వారితో పోటీ పడుతూ,ఉన్నతంగా రాణిస్తున్నారు.చదవడం,రాయటం మాత్రమే కాకుండా,చదరంగం ఆడటం లాంటి ఇతర ఆటలలో చురుగ్గా పాల్గొంటున్నారు.జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో రాణించి పథకాలు కూడా సాధిస్తున్నారు.అందుకే,అంధుల వరప్రసాదం అయిన లిపిని కనుగొన్న. బ్రెయిలీని మరోసారి స్మరించుకుందాం అన్నారు.అదేవిధంగా ఈరోజు బౌతిక,గణిత,ఖగోల శాస్త్రవేత్త,సిద్ధాంతకర్త,తత్త్వవేత్త అయిన సర్ ఐజాక్ న్యూటన్ జన్మదినం.ఆయన ఇంగ్లాండ్ దేశంలో జన్మించారు.మనం ఎక్కడైనా చెట్టుకింద కూర్చున్నప్పుడు ఆ చెట్టుకున్న పండు కిందికి ఎందుకు పడిందో ఆలోచించకుండా గబా, గబా తినేస్తాము.కానీ,న్యూటన్ ఒకసారి ఆపిల్ చెట్టు కింద కూర్చున్నప్పుడు ఆ పండు రాలి తన తలపై పడినప్పుడు,ఆలా ఎందుకు పడిందని ఆలోచించి గురుత్వాకర్షణ శక్తి వల్లనే ఇలా జరిగింది అని గ్రహించి,గురు త్వాకర్షణ సిద్ధాంతాన్ని ప్రతిపాదించాడు.ఇలా అనేక రంగాలలో విజయాలు ప్రపంచానికి అందించాడు అన్నా రు.ఈ కార్యక్రమశీలో వసతిగృహ సంక్షమ అధికారి రవీందర్ రెడ్డి తో.పాటు,విద్యార్థులు,వర్కర్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్‌హెచ్ఆర్‌సి ఎన్జీవో ఆధ్వర్యంలో లూయిూ బ్రెయిలి దినోత్సవం

## నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు చారకొండ బాబు

**చిన్నంబావి, జనవరి 4 (ప్రజాజ్యోతి)**

చిన్నంబావి మండల కేంద్రంలో లూయిూ బ్రెయిలీ జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించారు. లూయిూ బ్రెయిలీ ని ఉద్దేశించి మాట్లాడుతూ లుయిూ బ్రెయిలీ 1809వ సం,, జనవరి 4వ తేదీన పారిస్ దగ్గరలోని క్రూవే గ్రామంలో జన్మించాడు. అతని తల్లిదండ్రులు మేనికా బ్రెయిలీ, సైమన్ రెనే బ్రెయిలీ, బాల్యంలో మూడు సంవత్సరాల వయసులో ప్రమాదవశాత్తు రెండు కళ్ళను కోల్పోవడం జరిగింది. 1784లో వాలెంటైన్ హ్యూ ప్రారంభించిన అంధుల పాఠశాలలో లూయిూ బ్రెయిలీ చదువుకోడానికి వెళ్ళాడు. బ్రెయిల్ అసాధారణ ప్రతిభ సామర్థులు గల వ్యక్తిగా రాణించి అప్పటికి అమలులో ఉన్న c లైన్ టైప్ cపద్ధతి చదువుకొని 17 సంవత్సరాల వయసులో అదే స్కూలుకు ప్రొఫెసర్ గా నియమితులయ్యారు. పగలు విద్యార్థులకు బోధిస్తూ రాత్రి వేళలో విద్యార్థులు సులువుగా చదువుకోవడానికి, రాయడానికి వీలు పడే లిప్పి తయారీకి కృషి చేసేవాడు. అందులు చూసే అవకాశం లేదు కాబట్టి ప్రింటింగ్ విధానం స్పర్శకు ఎక్కువగా ఆధారపడి ఉండాలని గ్రహించాడు. అక్షరాలు నున్నగా కాకుండా గీతాలు కాకుండా చుక్కలు చుక్కలుగా ఉంటే బాగుంటదని గ్రహించాడు. 1821లో చార్లెస్ బార్బీయర్ అనే సైనిక్ అధికారి తన సైనికులు చీకటిలో కూడా తాను పంపిన సమాచారం గుర్తించేందుకు 12 ఉబెత్తు చుక్కలను సంకేత లిపిని తయారు చేశాడు. ఈ విషయం గురించి తెలుసుకున్న బ్రెయిలీ 12 చుక్కలను 6 చుక్కలకు తగ్గించి అవసరమైన రీతిలో వాటిని పేర్చి అక్షరాలు, పదాలు, అంకెలు, సంగీత చిహ్నాలు, రూపొందించాడు.లూయి బ్రెయిలీ అందుల కొరకు శ్రమపడి లిపిని కనుగొనడం చేత ఈ రోజు అందులకు ప్రపంచవ్యాప్తంగా లూయి బ్రెయిలీ కనుగొన్న లిపి ఈరోజుకు అందులకు ఎంతో ఉపయోగపడుతుందని ప్రాన్స్ దేశం కి ఎంతో ఖ్యాతిని గుర్తింపునిచ్చింది. అందుల బాధ ఇంకెవ్వరు పడకూడదు అనుకుని తన దృఢ సంకల్పం తో ఆరు చుక్కల లిపిని తానే స్వయంగా అభివృద్ధి చేసి, చూపులేని ఎందరో జీవితాల్లో వెలుగులు నింపారు. చూపులేని వాళ్ళు జీవితంలో ఎలాంటి కష్టం ఎదురైనా భయపడకుండా, బాధతో బతకకుండా ఆదిగమించాలి అనేవారట. చూపులేని వాళ్లు మిగతా అందరిలాగే మరో మార్గం చూసుకోవాలనే సంకల్పం ఉన్నవారికి స్ఫూర్తి నిచ్చారు. ఆయన ఆవిష్కరించిన లిపి ఇప్పుడు ఎందరో జీవితాలలో ఆశాకిరణమై సగర్వంగా ముందుకు నడిపిస్తుంది. మన ఇంట్లో ఒక్క క్షణం కరెంట్ పోతేనే తట్టుకోలేము. అలాంటిది అసలు చూపే లేకుంటే జీవితాంతం ఎలా గడపాలో ఊహించడం కూడా కష్టమే. అలాంటి చూపులేని వాళ్ళ జీవితాలలో తను పరిచయం చేసిన లిపితో ఎందరో జీవితాల్ని మార్చాడు. ప్రభుత్వం నిర్వహిస్తున్న అంధుల ఆశ్రమ పాఠశాలల్లో అలాంటి ఎందరో విద్యార్థులు చేరి, పేరుకే మేము అంధులం ప్రతిభలో మాత్రం కాదని మిగతా వారితో పోటీ పడుతూ, ఉన్నతంగా రాణిస్తున్నారు. చదవడం, రాయటం మాత్రమే కాకుండా, చదరంగం ఆడటం లాంటి ఇతర ఆటలలో చురుగ్గా పాల్గొంటున్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించి పథకాలు కూడా సాధిస్తున్నారు. అందుకే అంధుల వరప్రసాదం అయిన లిపిని కనుగొన్న లూయిూ బ్రెయిలీని మరోసారి చేద్దాం అని అన్ చూపులేని వాళ్ల బాధలు ఎలా ఉంటాయో అనుభవ పూర్వకశీగా గమనించాడు. అలాంటి బాధ ఇంకెవ్వరు పడకూడదు అనుకుని తన దృఢ సంకల్పం తో 6 చుక్కల లిపిని తానే స్వయంగా అభివృద్ధి చేసి, చూపులేని ఎందరో జీవితాల్లో వెలుగులు నింపారు. ఈ నిరంతర శ్రమ వల్ల 1851లో క్షయ వ్యాధికి గురై 1852 జనవరి 6న మరణించాడు. బ్రెయిలీ శిశువులు తమ గురువు రూపొందించిన కి గుర్తింపు నివ్వాలని పోరాటం చేశారు. లూయిూ బ్రెయిలీ లిపి తమ దేశ ముద్దుబిడ్డ అని ఫ్రాన్స్ కొనియాడింది. ఈరోజు ప్రపంచవ్యాప్తంగా లూయి బ్రెయిలీని గుర్తించి ఆయన జయంతి వర్ధంతి సందర్భంగా ప్రపంచ ప్రజలు ఘన నివాళులు అర్పిస్తున్నారు అని సందర్భంగా అన్నారు.





# నెల్లికొండ వీరస్వామి గౌడ్ దశదినకర్మలో పాల్గొన్న సిపిఎం నాయకులు

**కొల్లాపూర్ జనవరి 4 ప్రజా జ్యోతి**

కొల్లాపూర్ మండల కేంద్రంలో గల యన్మన్ బెట్ల గ్రామంలో మాదాస్ విజయ్ గౌడ్ మామగారు నెలికొండ వీరస్వామి గౌడ్ గారి దశదినకర్మలో సిపిఎం నాయకులు పాల్గొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి నెల్లికొండ వీరస్వామి గౌడ్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని కోరుకున్నారు.కార్యక్రమంలో సిపిఎం నాగర్ కర్నూల్ జిల్లా కమిటీ సభ్యులు ఏం దశరథం,యన్మన్ బెట్ల సిపిఎం గ్రామ కార్యదర్శి జల్లాపురం సురేందర్, నాయకులు,వెంకట కృష్ణారెడ్డి, రామ్ చందర్ గౌడ్, ఆనంద్,రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పొగమంచు వేళల్లో అప్రమత్తతే ప్రాణ రక్షణ

– చలికాల ప్రయాణంలో ముందు జాగ్రత్తలు తప్పనిసరి



**మహబూబ్‌నగర్ జనవరి 04 ( ప్రజా జ్యోతి బ్యూరో )**



మహబూబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా చలికాలం ప్రభావంతో రాత్రి వేళల్లో, తెల్లవారుజామున పొగమంచు తీవ్రత పెరుగుతున్న నేపథ్య ంలో వాహనదారులు అత్యంత అప్రమ త్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ దరావత్ జానకి పిలుపునిచ్చారు. పొగమంచు కారణంగా రహదారులపై ముందున్న వాహ నాలు స్పష్టంగా కనిపించక ప్రమాదాలు సంభవించే అవకాశం ఎక్కువగా ఉందని ఆమె హెచ్చరించారు. ప్రజల ప్రాణ భద్రతే లక్ష్యంగా ప్రధాన రహదారులు, జాతీయ రహదారులపై నిరంతర పోలీస్ పెట్రోలింగ్ కొనసాగిస్తున్నట్లు తెలిపారు. వాహనదారులు వేగం తగ్గించి ఒకే లైన్‌లో ప్రయాణించాలి, అనవసరంగా ఓవర్‌టేక్ చేయకూడదని సూచించారు. పొగమంచు వేళల్లో మ్యూజిక్ వినడం, తరచూ లైన్ మార్చడం ప్రమాదకరమని, వాహనాల మధ్య తగినంత దూరం పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి, హై–బీమ్‌కు బదులుగా లో–బీమ్ లైట్లు ఉపయోగించాలి, సడన్ బ్రేకులు నివారించాలి, రిఫ్లెక్టివ్ జాకెట్లుఉస్టిక్కర్లు వాడాలి, మలుపుల వద్ద ముందస్తు ఇండికేటర్ ఇవ్వాలి, రాత్రి మరియు తెల్లవారుజామున ప్రయాణాలను వీలైనంతవరకు నివారించాలి. కార్లు మరియు భారీ వాహనాల డ్రైవర్లు ఫాగ్ ల్యాంప్స్ లేదా లో–బీమ్ లైట్లు మాత్రమే వాడాలి, సాధారణం కంటే నెమ్మదిగా నడపాలి, ముందున్న వాహనానికి 3ఉ4 రెట్లు ఎక్కువ దూరం ఉంచాలి, డిఫాగర్ వినియోగించాలి లేదా విండోలను కొద్దిగా ఓపెన్ చేయాలి, విజిబిలిటీ తక్కువగా ఉన్నప్పుడు హాజర్డ్ లైట్లు ఉపయోగించాలి, మలుపుల వద్ద ఓవర్‌టేక్ చేయకూడదు, వైపర్స్ఉబ్రేకులుఉలైట్లు సక్రమంగా ఉన్నాయో ముందుగానే తనిఖీ చేయాలి. ప్రయాణానికి ముందే బయలుదేరి తొందరపడకుండా గమ్యం చేరుకోవాలని, విజిబిలిటీ అత్యంత తక్కువగా ఉన్నప్పుడు సురక్షత ప్రదేశంలో వాహనం ఆపి పరిస్థితి మెరుగుపడేవరకు వేచి ఉండాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని జిల్లా పోలీస్ శాఖ కోరింది.

# రోడ్డు ప్రమాదం లో గాయపడిన వారిని సకాలంలో హాస్పిటల్ చేర్చిన 108 సిబ్బంది

**చిన్నంబావి, జనవరి 4 (ప్రజాజ్యోతి)**



చిన్నంబావి మండల కేంద్రంలో ఆదివారం రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది.చిన్నంబావి మండలం నుంచి పెబ్బేర్ వైపు వెళ్తున్న బైక్, మండల కేంద్రంలోని జ్యోతిరావు పూలే విగ్రహం సమీపంలో ముందుగా వెళ్తున్న ఎద్దుల బండిని వెనుక నుంచి బైక్ ఢీ కొంది. ఈ ప్రమాదంలో బైక్‌పై ప్రయాణిస్తున్న పెంట్లవెల్లి మండలం జటప్రోల్ గ్రామానికి చెందిన శాలి భాష గుర్తించారు తలకు తీవ్ర గాయాలయ్యాయి ఘటనను గమనించిన స్థానికులు, పోలీసు సిబ్బంది వెంటనే 108కు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న చిన్నంబావి మండలc108c సిబ్బంది మెడికల్ టెక్నీషియన్ మేకల శ్రీధర్ డ్రైవర్ శివయ్య హుటా హుటిన ఘటన ప్రాంతానికి వెళ్లి గాయపడిన వ్యక్తిని అంబులెన్సు లోకి తరలించి వారికి అవసరమైన ప్రాథమిక చికిత్స అందిస్తూ కొల్లాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించటం జరిగింది డాక్టర్ సలహాల మేరకు తగిన ప్రాథమిక చికిత్స అందించడం జరిగింది.

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు డిసి రవి కుమార్

**కొల్లాపూర్ జనవరి 4 ప్రజా జ్యోతి**


పెంట్లవెల్లి మండలం మల్లేశ్వరం వేంకల్ గ్రామపంచాయతి ఎన్నికలలో గ్రామ సర్పంచ్ గా మధుగం శిరీష నరసింహ్మా యాదవ్ విజయం సాధిస్తే గ్రామంలో ఎవరికైనా ఆడబిడ్డ జన్మిస్తే నా వంతుగా వారి కుటుంబానికి ఆర్థిక సహాయం చేస్తానని ఎన్నికల్లో మాట ఇచ్చారు అనంతరం ఆదివారము రోజు కోళ్ల నరేష్ యాదవ్ దంపతులకు ఆడబిడ్డ పుట్టిన సందర్భంగా గ్రామ పంచాయతీ ఎన్నికలలో ఇచ్చిన మాట మాట ప్రకారం మాటను నిలబెట్టు డిసిరవికుమార్. కోళ్ల నరేష్ దంపతులకు3000/-రూపాయలునుఅందజేశారు.అనంతరం వారితో పెంట్లవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మధుగం నరసింహ్మా యాదవ్ కూడా 3000/రూపాయలు ఇద్దరు నాయకులు కలిసి మొత్తం అమౌంటు.6000/-రూపాయలను కోళ్ల నరేష్ యాదవ్ దంపతులకు అందజేశారు.గ్రామంలో బడుగు బలహీన వర్గాలకు చెందిన ప్రతి ఆడబిడ్డలకు వివాహం జరుగుతే 5000 రూపాయలు లేక పదివేల రూపాయలను వివాహం చేసుకునే ఆడపడుచుకు అందిస్తా మని కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు డిసి రవికుమార్ మాట్లాడారు.కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భోగ్యం నరసింహ్మా నాయుడు, వార్డు మెంబర్ రొడ్డ రాజు, ఏదుల శ్రీనివాస్ గౌడ్, సంఘం రాజు, మాజీ వార్డ్ మెంబర్ పెద్దరాజు, ల్యాబ్ రాము యాదవ్, కేశపోగుల శేఖర్, పుట్ట వంశి గౌడ్, మూరకొండ నరసింహ్మా తదితరులు పాల్గొన్నారు.



# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన...ప్రజా వైద్యులు గౌరవ శ్రీ డాక్టర్ పగిడాల శ్రీనివాస్

**కొల్లాపూర్ జనవరి 4 ప్రజా జ్యోతి**

రామాపురం గ్రామం తుల ఈశ్వరయ్య అనారోగ్యంతో పరమపదించారు విషయం తెలియగానే నేడు వారి నివాసానికివెళ్ళి కుటుంబ సభ్యులకు సంతాపం తెలియ జేస్తూ పార్థివదేహానికి పూల మాలతో నివాళులర్పించి ఆత్మ కు శాంతి చేకూరాలని కోరు కుంటూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియ జేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ ప్రజా వైద్యులు డాక్టర్ పగిడాల శ్రీనివాస్.వారితో పాటుగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గ్రామ గ్రామస్తులు బంధువులు తదితరులు పాల్గొన్నారు



# సర్పంచ్ మారుపాకుల చిట్టెమ్మ సురేందర్ గౌడ్ లకు సన్మానం

**జై గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుండ్రాతి నారాయణ గౌడ్**

**కొల్లాపూర్ జనవరి 4 ప్రజా జ్యోతి**

గ్రామ పంచాయతీ ఎన్నిక ల్లో విజయం సాధించిన పెంట్లవెల్లి మేయర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మారిపాకుల చిట్టెమ్మ సురేందర్ గౌడ్ ను సన్మానించిన.జై గౌడ్ సంగం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షడు గుండ్రాతి నారాయణ గౌడ్. పెంట్లవెల్లి మండల మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచిగా 1600 చిలుకు ఓట్ల మెజార్టీతో గెలుపొందిన సర్పంచ్ మారుపాకుల చిట్టెమ్మ దంపతులకు శాలువాలతో సన్మానించిన రాష్ట్రబృందం.కార్యక్రమంలోజై గౌడ్ సంగం కొల్లాపూర్ తాలూకా అధ్యక్షడు సూరగౌని వెంకస్వామి గౌడ్.జిల్లా అధ్యక్షడు తమటం వెంకటస్వామి గౌడ్,జై గౌడ్ సంగం మహిళా విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి సోమ శశికళ గౌడ్, రాష్ట్ర కార్యదర్శిలు వేముల లచ్చ గౌడ్, దగడాల సుదర్శన్ గౌడ్, సోమ భాస్కర్ గౌడ్, జై గౌడ్ సంగం కొల్లాపూర్ తాలూక జై గౌడ్ ఉద్యమ నేతలు గుర్రం వరలక్ష్మ, వెంకటస్వామి గౌడ్, అల్వాల వెంకటస్వామి గౌడ్, గుండ్రాతి సత్యం గౌడ్ మరియు పెంట్లవెల్లి గ్రామ గౌడ బంధువులు తదితరులు పాల్గొన్నారు.



# రంగీనేని జగదీశ్వరుడును పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ పగిడాల శ్రీనివాస్



**కొల్లాపూర్ జనవరి 4 ప్రజా జ్యోతి**

స్వల్ప అస్వస్థతకు గురై హైద్రా బాద్ లో చికిత్స చేయించుకుని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జగదీశ్వరుడు ని పరామర్శించిన కొల్లాపూర్ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ పగిడాల శ్రీనివాస్. కాంగ్రెస్ పార్టీలో గల్లి నుండి ఢిల్లీ దాకా పదవులు చేసి జాతీయస్థాయి పదవిలో కొనసాగి పల్లె నుంచి ఢిల్లీ దాకా జగ్గు అనే పదాన్ని కాంగ్రెస్ పార్టీకే వన్నె తెచ్చిన మహనీయుడు జగ్గు ఆయనకు ఆరోగ్య పరిస్థితి బాలేదు వలన విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రూలర్ డెవలప్మెంట్ డైరెక్టర్ పరిటాల శ్రీనివాస్ జగ్గు ఆరోగ్యము ఎలా ఉంది అని అడిగి తెలుసుకున్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరాలి

## -మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి

**భూత్పూర్ జనవరి 04 ప్రజా జ్యోతి**

రెండేళ్ల కాంగ్రెస్ పాలన పట్ల ప్రజలు విసుగు చెంది,బీఆర్ఎస్ పార్టీ పట్ల రోజు రోజుకు ప్రజల్లో ఆదరణ పెరుగుతోందని, మళ్లీ రాష్ట్రంలో బీఆర్ఎస్దే అధికారమని మాజీ ఆల వెంకటేశ్వర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.త్వరలో నిర్వహించనున్న మున్సిపల్ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. పోటీ చేసేందుకు పార్టీ టికెట్ ఎవరికి ఇచ్చినా అతని విజయం కోసం కార్యకర్తలు పని చేయాలని కోరారు.ఆదివారం అన్నసాగర్ గ్రామంలోని మాజీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో భూత్పూర్,దేవరకద్ర,కొత్తకోట లకు చెందిన ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భూత్పూర్,కొత్తకోట మున్సిపాలిటీలో

ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించామని,ఆ పనులు పూర్తి చేస్తే బీఆర్ఎస్ కు పేరు వస్తుందని, కాంగ్రెస్ పెండింగ్లో పెట్టిందని ఆరోపించారు. ప్రజలకు ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వ మోసం ఏంటో అర్థమైందని,ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. అబద్ధాలు, అమలుకాని హామీలతో గద్దెనెక్కిన రేవంత్రెడ్డి రెండేళ్లు పూర్తయినా ఒక్కటి కూడా అమలు చేయలేదన్నారు. ఆరు గ్యారెంటీలన్నీ పచ్చి బూటకమన్నారు. బీఆర్ఎస్ హయాంలో ప్రతి ఇంటికి సంక్షమ, అభివృద్ధి ఫలాలు అందాయన్నారు. రైతుబంధు, కేసీఆర్ కిట్, కల్యాణలక్ష్మ, రైతుబీమా, పంటల కొనుగోలు వంటి ఎన్నో పథకాలు సమర్థవంతంగా అమలయ్యాయన్నారు. రేవంత్రెడ్డి ప్రభుత్వ వైఫల్యాలను బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు ప్రజలకు వివరించి మున్సిపల్

ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులనూగెలిపించుకోవాలన్నారు. ప్రతి కార్యకర్త పార్టీ అభివృద్ధికిపాటుపడాలన్నారు.

ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు వామన్ గౌడ్, బస్వరాజు గౌడ్, చంద్రశేఖర్ గౌడ్, జెట్టి నర్సింహారెడ్డి, విశ్వేశ్వర్,సాధీక్,ప్రశాంత్,రాము,గడ్డం ప్రేం తదితరులు పాల్గొన్నారు.




# దశదినకర్మ కార్యక్రమాలకు హాజరైన కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ పగి డాల శ్రీనివాస్



**కొల్లాపూర్ జనవరి 4 ప్రజా జ్యోతి**

కొల్లాపూర్ పట్టణానికి చెందిన రిటైర్డ్ టీచర్ కుడికిళ్ళ రామస్వామి దశదినకర్మ కార్యక్రమం వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన రూలర్ డెవలప్మెంట్ ఒ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ పగిడాల శ్రీనివాస్ రామస్వామి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పట్టణ పరిధిలోని లోటస్ ఫంక్షన్ హాల్ ఆవరణలో జరిగిన అలవాల కేశవరెడ్డి దశదినకర్మ భగవంతుడు ఆయన ఆత్మకు శాంతించాలని డాక్టర్ పగడాల శ్రీనివాస్ వేడుకున్నారు.

